క్లుప్తంగా

దెండుకూరు వైద్యాధికారిగా పృథ్వీరాజ్

మధిర: మండలంలోని దెండుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ బోడ సాయి పృథ్వీరాజ్ నాయక్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దవాఖాన వైద్యురాలు డాక్టర్ కనకపూడి సునీత, సిబ్బంది గోలి రమాదేవి, గోవిందు, పద్మావతి, సుబ్బలక్ష్మి, కౌసల్య ఉన్నారు.

రామరథానికి స్వాగతం

ఏన్కూరు: హైదరాబాద్ కూకట్‌పల్లి ఇస్కాన్ టెంపుల్ నుంచి బయలుదేరిన రామరథానికి మండలంలో శివాలయం భక్తులు మంగళవారం ఘనస్వాగతం పలికారు. సాయిబాబా మందిరం నుండి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గుమ్మడెల్లి నాగేశ్వరరావు, గోపయ్య, నల్లమోతుల రమేష్, వెంకటేశ్వర్లు, ముత్యం పాల్గొన్నారు.

‘ఉపాధి’ కూలీల పొట్ట కొట్టేందుకు కుట్ర

సత్తుపల్లిరూరల్: ఉపాధిహామీ కూలీల పొట్ట కొట్టేందుకు ఉపాధిహామీ పనుల వద్ద ఫొటోల పేరిట వారి పొట్టకొట్టేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కూలీలకు రెండుపూటలా పని చేయమనే విధానంతో కూలీలకు తీవ్రంగా నష్టం జరుగుతుందని వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలన్నారు. కూలీలకు మెరుగైన ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సమస్యలపై పోరాటాలు ఉధృతం

ఎర్రుపాలెం: రానున్న రోజుల్లో గ్రామాల్లోని స్థానిక సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని రైతులకు పాస్‌పుస్తకాలు రాలేదని, రైతు బంధు, బీమా పథకాలు అందడం లేదన్నారు. ఈ సమావేశంలో తేలప్రోలు రాధాకృష్ణ, షేక్ నాగులు, గామాసు జోగయ్య, సగ్గుర్తి సంజీవరావు, వెంకట్రామయ్య, రామిశెట్టి సురేష్, దేవరకొండ రామకృష్ణ, కోటి సుబ్బారెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, బసవయ్య, తదితరులున్నారు.

నిధులు లేక గ్రామాలు వెలవెల

ఏన్కూరు: నిధులు లేక గ్రామాలు వెలవెల బోతున్నాయని ఎంపీపీ ఆరెం వరలక్ష్మీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు రూ.35 వేల కోట్ల నిధులు కేటాయించగా ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వేరే పనులకు దారి మళ్లించిదన్నారు. సర్పంచ్‌లు తమ పదవులకు రాజీనామా చేయడం, భిక్షాటన చేయడం స్థానిక సంస్థల నిర్వీర్యానికి నిదర్శనమన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు బీపీ, షుగర్ పరీక్షలు చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, క్లబ్ ఆర్సీ దారా శ్రీనువాసరావు, డీసీ మెంబర్ పులబాల వెంకటేశ్వర్లు, కోశాధికారి అనుమోలు సర్వేశ్వర్‌రావు, యర్రి నరసింహారావు, నంబూరి ప్రసాద్, బొడ్డు రామలక్ష్మణ్, ఆంజనేయులు, మురళి, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

చింతకాని: మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో మంగళవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు ప్రారంభించారు. పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్లు రాగిణి, వెంకటేశ్వరరావు, గోపాలమిత్రలు మోహన్‌రావు, రామచంద్రు, ముత్తయ్య, రవి, సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

ఎర్రుపాలెం: మండలంలోని ఇనగాలి, మీనవోలు, ఎర్రుపాలెం గ్రామాలకు చెందిన పలువురి లబ్ధిదారులకు మంగళవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి రూ.48వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కృషితో లబ్ధిదారులకు చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇనగాలి సర్పంచ్ యరమల వెంకటరెడ్డి, బండారు నర్సింహారావు, ఇస్మాయిల్, బాబురావు, శ్రీనివాసరావు, ఏడుకొండలు, సుధాకర్, సంపత్, సాంబశివరావు పాల్గొన్నారు.

మా ఇష్టం... మట్టి తవ్వకం !

- ఒక్కో టిప్పర్ రూ.5వేల చొప్పున అమ్మకం
- రూ.లక్షల్లో అర్జిస్తున్న మాఫియా
- అయినా పట్టింపు లేనట్లుగా అధికారులు


బత్తులపల్లిలో తవ్వకాలు చేపట్టిన ప్రదేశం

కల్లూరు రూరల్: కల్లూరు మండలంలో మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. సరైన అజమాయిషీ లేకపోవటంతో మట్టి తోలకాలు నిరంతరాయంగా సాగుతున్నాయి. మండలంలో ఈ మధ్యకాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. దీంతో నూతన గృహాలు నిర్మాణం చేయటానికి లోతట్టు ప్రాంతాలు, ఎత్తు పల్లాలు సరిచేయటానికి మట్టి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని పసిగట్టిన కొంతమంది మట్టి వ్యాపారానికి శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని బత్తులపల్లి, లింగాల, చెన్నూరు, పేరువంచ, కల్లూరు తదితర ప్రాంతాల్లో క్వారీలు ఏర్పాటు చేసి యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేస్తున్నారు.

అనుమతులేవి..?

భూమి నుంచి మట్టి, మొరం, ఇతర తవ్వకాలు చేయాలంటే తప్పనిసరిగా మైనింగ్ శాఖ అనుమతి తప్పనిసరి. కానీ మట్టి మాఫియా ఇదేమి పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేకపోవటం మట్టి వ్యాపారుల పాలిటవరంగా మారింది. కల్లూరులో మట్టికి ఇటీవల డిమాండ్ పెరిగింది. దీంతో కొంతమంది మట్టి వ్యాపారులు పుట్టుకొచ్చారు.

టిప్పర్ మట్టి రూ.5 వేలు, ట్రాక్టర్ రూ.1,500

నిర్మాణ పనులకు సంబంధించి మట్టి అవసరాన్ని ఆసరాగా తీసుకొని మట్టి రేట్లు పెంచారు. ఒక్కో టిప్పర్ మట్టి రూ.5,000లు, ట్రాక్టర్ మట్టి రూ.1,500 విక్రయిస్తున్నారు. టిప్పర్లు, డంపర్లను ఇతర ప్రాంతాల నుండి అద్దెకు తెచ్చి రవాణాకు ఉపయోగిస్తున్నారు. మట్టి వ్యాపారం లక్షల్లో కొనసాగుతుంది.


బత్తులపల్లి క్వారీ వద్ద టిప్పర్‌లో మట్టి లోడ్ ..


మట్టి తరలిస్తున్న టిప్పర్..

నిఘా పెంచాలి..

అక్రమ మట్టి తవ్వకాలు నిరోధించడానికి పోలీసులు, రెవెన్యూ శాఖలు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. రెవెన్యూ శాఖకు గ్రామ స్థాయిలో పర్యవేక్షణకు వీఆర్‌ఓలు లేకపోవటంతో సమస్యగా మారింది. కల్లూరులో కొంతమంది మట్టి వ్యాపార బ్రోకర్లు తయారై ముందుగా ఆర్డర్లు తీసుకొని, రేట్లు ఫిక్స్ చేస్తున్నారు. కల్లూరు, బత్తులపల్లిల్లో తవ్విన క్వారీలు పరిశీలించి, ఈ క్వారీల్లో ఎవరూ మట్టి తవ్వి రవాణా చేశారో విచారణ జరిపిస్తే, మట్టి మాఫియా మూలాలు బయటకు వస్తాయని భావిస్తున్నారు. మైనింగ్, పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకుంటే అక్రమ మట్టి వ్యాపారాన్ని అరికట్టవచ్చు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ


వైరా: విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు


మధిర: విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వైరా: తెలంగాణ రాష్ట్ర సోషల్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం వైరా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోషల్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. మొత్తం 29 మందిలో ఆరుగురు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంఈఓ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎంలు శాంతకుమారి పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: మండల స్థాయిలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సాంఘిక శాస్త్రం టాలెంట్‌టెస్ట్‌లో విజేతలను నిర్వాహకులు నక్కా రాజేశ్వరరావు వెల్లడించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

మధిర: పట్టణంలోని టీవీఎం పాఠశాలలో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు.

ఏన్కూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర సాంఘిక శాస్త్రం ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు ఎ.శైలా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి విజయలక్ష్మీ, యన్ బీసింగ్ పాల్గొన్నారు.

కల్లూరు: కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విజేతలకు పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున పోట్రు శ్రీనివాసరావు, కిరణ్‌లు బహుమతులు అందచేశారు. ఎంఈఓ దామోదర ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ కుతుంబాక శ్రీనివాసరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మాధవరావు, సోషల్ ఫోరం అధ్యక్షుడు మార్క్, రాములు, వీరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సత్తుపల్లిటౌన్: విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఫోరం నిర్వాహకులు

బోనకల్: మండలంలోని రావినూతల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విజేతలు ఈ నెల7న ఖమ్మంలో జరిగే టాలెంట్ టెస్ట్‌లో పాల్గొననున్నారు. ఎఫ్‌ఎల్‌ఎం నోడల్ ఆఫీసర్ చలపతిరావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, రామకృష్ణ, జ్ఞానేశ్వరరావు పాల్గొన్నారు.

దేశ భవితలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం


వైరా: టీఎల్‌ఎం మేళాను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్


ముదిగొండ: జెడ్పీఉన్నత పాఠశాలలో..

వైరా: దేశ భవిష్యత్తును తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. మంగళవారం వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తొలిమెట్టు మండల స్థాయి టీఎల్‌ఎం మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శనలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, సీఎంఓ రాజశేఖర్, ఎంపీపీ పావని, జెడ్పీటీసీ కనకదుర్గ, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు రంగారెడ్డి, శివన్నారాయణ, ఎంఈఓ కె.వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలోని వివిధ పాఠశాలలో తయారు చేసిన టీఎల్‌ఎంను జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రదర్శించగా ఈ మేళాను ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ప్రారంభించారు. ఎంఈఓ రామాచారీ, నోడల్ ఆఫీసర్ రాంమోహన్‌రావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం వెంకట్రామిరెడ్డి, ప్రేమ్‌కుమార్, నాజర్, వైస్ ఎంపీపీ దామెదర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పెనుబల్లి: టీఎంఎల్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ..

పెనుబల్లి : మండలంలో టీఎల్‌ఎం మేళాను ఎంపీపీ లక్కినేని అలేఖ్య, జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావులు ప్రారంభించారు. సీఐ హనోక్, ఎంపీడీఓ కావూరి మహాలక్ష్మి, ఎంఈవో సీహెచ్ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ఎం.రమాదేవి, సీఎంఓ రాజశేఖర్, నోడల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఎం బి.నరసింహారావు, పి.రమేష్, పాల్గొన్నారు.

కారేపల్లి: మండలంలో టీఎల్‌ఎంను ప్రదర్శనను జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి రవికుమార్ ప్రారంభించారు. మండల విద్యాశాఖ అధికారి జయరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లాడ: మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, జెడ్పీటీసీ దిరిశాల ప్రమీల, ఎంఈఓ దామోదరప్రసాద్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కారేపల్లి: కారేపల్లి హైస్కూల్‌లో..


తల్లాడ: మల్లవరంలో..

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

సత్తుపల్లిటౌన్: రాష్ట్రోపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం 2023 డైరీని మంగళవారం స్థానిక జ్యోతి నిలయం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో సత్తుపల్లి ఎంఈఓ బి.రాములు డైరీని, సర్వశిక్షాభియాన్ జిల్లా మానిటరింగ్ అధికారి రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.నర్సయ్య, ఈ.శ్రీకాంత్, పవన్, రాజ్యలక్ష్మి, మధుసూదన్‌రాజు పాల్గొన్నారు.

వైరా: పే బ్యాక్ టు ద సొసైటీ ప్రమోటింగ్ ఎడ్యుకేషన్ వారు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను వైరాలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ఆవిష్కరించారు. సంస్థ వ్యవస్థాపకుడు జంగం లక్ష్మణరావు, సభ్యులు సాల్మన్‌రాజు, తుమ్మలచిన్నీ, నాగరాజు, పుల్లారావు, ఓర్సు శ్రీను, గౌస్, సురేష్, ఏసోబు, రత్నరాజు, రాంబాబు, శాంతకుమారి, ప్రభాకర్, జాన్,సైదులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో పీఆర్టీయూ క్యాలెండర్లు, డైరీలను ఎంఈఓ ప్రభాకర్, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపల్లి సంగిరెడ్డి, పాటి బాలకృష్ణలు ఆవిష్కరించారు. శ్రీను, డి.వెంకటేశ్వర్లు, జంగా గురునాథరెడ్డి, వెంకటేశ్వరావు, నాగరాజు, లింగయ్య, కృష్ణారెడ్డి, విజయ, శిరీష తదితరులున్నారు.

గోదాదేవికి గాజుల ఉత్సవం



సత్తుపల్లిరూరల్: రేజర్లలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్యప్రభంద ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం ప్రముఖ ప్రవచన కర్త ఎస్‌సీహెచ్ రామకృష్ణమాచార్య శ్రీ గోదాదేవికి ఘనంగా గాజుల ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుష్పావతి, నాగేంద్రమ్మ, రూపారాణి, అరుణకుమారి, ప్రేమలత, గొర్ల వరలక్ష్మి, విజయశ్రీ, సరస్వతి, మాధవి, లక్ష్మీ, శాంతి పాల్గొన్నారు.

టీబీ నియంత్రణే లక్ష్యం

ఏన్కూరు: టీబీ నియంత్రణే ప్రభుత్వ లక్ష్యమని వైద్యాధికారి సుబ్బారావు తెలిపారు. మండల కేంద్రంలో టీబీ నియంత్రణే లక్ష్యంగా మంగళవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఐదు గ్రామాల్లో 750 ఇళ్లను సర్వే చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సతీష్, వలంటీర్లు లింగాల ఝాన్సి, బండ మధు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

మధిర: మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో 7వ వార్డులో అంగన్ వాడీ-1 సెంటర్‌లో మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్ పాల్గొని విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లింగంపల్లి అప్పారావు, సిబ్బంది సుజాత, సుధీర్, శ్యామ్, అజయ్, అంగన్వాడీ టీచర్ మేరీ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి


మత్కేపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

చింతకాని : గ్రామపంచాయతీలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తెలిపారు. మండలంలోని మత్కేపల్లిలో జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నేరుగా నిధులను మంజూరు చేస్తున్నందున అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా నిర్మించుకోవచ్చని తెలిపారు. కాగా, మండలంలోని నాగులవంచ ప్రాథమిక పాఠశాల ఆవరణలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్లు, డైరీలను జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిషోర్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, సర్పంచ్‌లు తిరుపతి కొండల్‌రావు, ఆలస్యం నాగమణి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ మంగీలాల్, ఎంపీఓ రవీంద్రప్రసాద్, ఎంఈఓ మోదుగు శ్యాంసన్, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోటకూరి శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ఈనెల 6న మంత్రుల పర్యటన

- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర


తల్లాడ : రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య, తదితరులు

కల్లూరు రూరల్/తల్లాడ: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి మండల కేంద్రాలకు అనుసంధానంగా బీటీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. కల్లూరు, తల్లాడ మండలాల్లో నిర్మించనున్న రోడ్లకు ఈనెల 6న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. ఈ సందర్భంగా మంగళవారం రెండు మండలాల్లో అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే సండ్ర... వివరాలు వెల్లడించారు. రహదారులు ప్రజల సంపదని.. వాటిని పాడుచేయకుండా వినియోగించుకోవాలని సూచించారు. కాగా, మంత్రుల పర్యటన సందర్భంగా భారీ ర్యాలీ, సభ నిర్వహించనున్న నేపథ్యాన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమాల్లో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జెడ్పీటీసీలు ఎండీ.ఇస్మాయిల్, దిరిశాల ప్రమీల, ఎంపీపీలు బీరవెల్లి రఘు, దొడ్డా శ్రీనివాసరావుతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు పాలెపు రామారావు, లక్కినేని రఘు, చందర్‌రావు, భాస్కర్‌రావు, డి.వెంకట్‌లాల్, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దూపాటి భద్రరాజు, నారపోగు వెంకట్, అయిలూరి లక్ష్మి, అయిలూరి ప్రదీప్‌రెడ్డి, అన్నెం కోటిరెడ్డి పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారం

ఎర్రుపాలెం: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీనే అధికారం సాధిస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు అన్నారు. మంగళవారం మండలంలోని బనిగండ్లపాడు, ఎర్రుపాలెం గ్రామాల్లో పార్టీ మండలాధ్యక్షుడు ముక్కపాటి శ్రీనివాసరావుతో కలిసి పర్యటించారు. బూత్ కమిటీ ఇన్‌చార్జ్‌లతో సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిర్యాల నాగేశ్వరరావు, దేవరకొండ కోటేశ్వరరావు, రామకృష్ణ, అచ్చారావు, చారుగుండ్ల మల్లిఖార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న సీఎం

వైరా: తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గడిపల్లి కవిత విమర్శించారు. వైరాలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో డి.రామ్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాల వారు వివిధ పార్టీల నుంచి వైఎస్ఆర్ టీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి కవిత పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలకే పేర్లు మార్చి రాష్ట్రంలో కొనసాగిస్తున్నారన్నారు. ప్రజల హృదయాల్లో వైఎస్ఆర్ చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, వెంకటరామరాజు, రాంబాబు, జకరయ్య, కరీం, నాగరాజు, సతీష్, నాగమణి, మమత, కావేరి, సైదబాబు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు


మాట్లాడుతున్న జయప్రదబాయ్

సత్తుపల్లి: సత్తుపల్లి శ్రీ బండి శోభనాచలం(ఎస్‌బీఎస్) ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింటామని ఇంటర్మీడియట్ ఎడ్యూకేషన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జయప్రదబాయ్ తెలిపారు. స్థానిక జూనియర్ కళాశాలను మంగళవారం పరిశీలించి వసతులను, తరగతి గదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో బోధన బాగుందని, వసతి సౌకర్యం కల్పించాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు తిరుమలయ్య, సతీష్, అయూబ్‌ఖాన్, ప్రసాద్‌బాబు, నర్సింహారావు, శ్రీనివాస్, రవి, సంపత్, కమలాకర్, వసంత, అనసూర్య, నందకిషోర్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి జీవితం ఆదర్శనీయం

సావిత్రీబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శమని పలువురు కొనియాడారు. తొలి తరం ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మంగళవారం ఆమె చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్


వైరా: సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులు..


మధిర: మడుపల్లి హైస్కూల్‌లో..


కల్లూరు: అంబేద్కర్ నగర్‌లో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం..


ఎర్రుపాలెం: మామునూరులో..


కొణిజర్ల: గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో..


బోనకల్: సావిత్రీబాయి చిత్రపటానికి నివాళి..



కారేపల్లిలో..